# ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్

భువనగిరి అర్బన్, డిసెంబర్ 26 : ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని రైతు సంఘం కార్యాలయంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, నీటిపారుదల రంగాలకు సంబంధించిన అంశాలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ, 3 లక్షల రుణం, కౌలు రైతులతో సహా ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా, భూమి లేని వారికి 12 వేల రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకంతో పాటు నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందుల వ్యాపారం చేసే వారిపై పీడీ యాక్ట్ తోపాటు ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తోడుగా బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అసైన్డ్ భూముల పునరుద్ధరణ, భూ సేకరణలో పట్టా భూములతో పాటు అసైన్డ్ భూములకు కూడా సమాన ధర చెల్లిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. పాలకు లీటర్‌కు 5 రూపాయల ప్రోత్సాహకం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కోతులు, అడవి పందుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, కార్యదర్శి మాటూరి బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు, చీరిక అలివేలు, జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, రేకల శ్రీశైలం, చీరిక సంజీవరెడ్డి, సుదగాని సత్యరాజయ్య, కోట రామచంద్రారెడ్డి, జిట్ట అంజిరెడ్డి, కేసిరెడ్డి యాదవరెడ్డి, పొట్ట శ్రీనివాస్, గణబోయిన భాస్కర్ పాల్గొన్నారు.


అయ్యప్ప ఆలయంలో చండీ హోమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

## అయ్యప్ప ఆలయంలో మహా చండీ హోమం

భువనగిరి అర్బన్, డిసెంబర్ 26 : భువనగిరి పట్టణ పరిధిలోని శబరీనగర్‌లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేశ్ ఆధ్వర్యంలో మంగళవారం 18వ మండల కాల పూజ మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ భాస్కరభట్ల కాశీవిశ్వనాథ్ శర్మ, బ్రహ్మశ్రీ శనగొండ శివకిరణ్ శర్మ, ఆలయ ప్రధానార్చకుడు నరేందర్ శర్మ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. గణపతి హోమం, కలశాభిషేకం, నవాభిషేకం, వస్త్రాలంకరణ, మహా చండీహోమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శ్యాంసుందర్, ఆలయ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, గాదె శ్రీనివాస్, ఉప్పల రమేశ్, మంచాల రుషికేశ్, చింత రాజు, రవి, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, చీకటిమల్ల రాములు, ఉపేశ్‌చారి, కొడిత్యాల నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కలిసిన పోచంపల్లి నాయకులు

భూదాన్‌పోచంపల్లి డిసెంబర్ 26 : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను భూదాన్‌పోచంపల్లికి చెందిన నాయకులు హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సురపల్లి రమేశ్, పద్మశాలి యువజన సంఘం గౌరవాధ్యక్షుడు భోగ స్వామి, నాయకులు రాపోలు శ్రీనివాస్, కటుకూరి పాండు, సురపల్లి నిఖిల్ పాల్గొన్నారు.

## 29న పోచంపల్లి బ్యాంక్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 26 : ఈ నెల 29న హయత్‌నగర్‌లో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖను ప్రారంభించనున్నట్లు బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం, బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాసులు మంగళవారం విలేకరులకు తెలిపారు.

రాచకొండ డిప్యూటీ కమిషనర్ సాయిశ్రీ చేతుల మీదుగా బ్యాంక్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాలస్వామి హాజరుకానున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సాయం

భువనగిరి అర్బన్, డిసెంబర్ 26 : భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన పెంబర్తి నర్సింగ్‌రావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. వార్డుకు చెందిన బండారు లోకేశ్వర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో భూషపాక శంకరయ్య, సురుపంగ సుభాశ్, గుడెంకి లక్ష్మీనర్సయ్య, పెంబర్తి నవీన్ పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు ఫర్నిచర్ అందజేత

బీబీనగర్, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో చికిత్స కోసం వచ్చిన రోగులు ఫర్నిచర్ లేక ఇబ్బందులు పడుతున్నారు. దాంతో కాసుల ఆంజనేయులుగౌడ్ సహకారంతో సబ్ సెంటర్‌కు కావాల్సిన కుర్చీలు, టేబుళ్లు, ఫ్యాన్‌ను మంగళవారం అందజేశారు. నాయకులు కాసుల సాయిగౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానంద్, వేణుగౌడ్, గడ్డం రాజు, కాసుల చింటు, ప్రశాంత్‌రెడ్డి, నరేశ్, ఉపేందర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## చేపల వలలో చిక్కుకొని వ్యక్తి మృతి

వలిగొండ, డిసెంబర్ 26 : చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గోకారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని గోకారం గ్రామానికి చెందిన పబ్బు శ్రీరాములు(65) ఆదివారం ఆదివారం ఉదయం గ్రామంలోని మల్ల సముద్రంలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోడంతో ఆయన ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చెరువు పరిసరాలతోపాటు బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకి లభ్యం కాలేదు. మంగళవారం ఉదయం 11 గంటలకు చెరువు వద్దకు వెళ్లి వెతకగా మృతదేహం కనిపించింది. చేపల వలలో చుట్టుకొని మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.


జాల గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి

## కౌంట్ మినిస్ట్రీస్ సంస్థ సేవలు అభినందనీయం

- జాల సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి

రాజాపేట, డిసెంబర్ 26 : పేదల సంక్షేమం కోసం కౌంట్ మినిస్ట్రీస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు అన్నారు. మంగళవారం మండలంలోని జాల సెంట్ జెకారియా పాఠశాలలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌంట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బిషఫ్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ కోటగిరి పాండరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు అవ్వారి శ్రీనివాస్ ప్రసాద్, సుధారాణి దంపతులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్వాములు బొబ్బిళ్ల శ్రీరాములు, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, పెద్దగోని రమేశ్‌గౌడ్, అంతటి రాముగౌడ్, పందుల రాజేశ్ గౌడ్ పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆలయానికి పాదయాత్ర..

బొమ్మలరామారం, డిసెంబర్ 26 : మండలంలోని సోలిపేట గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం పూర్తయ్యింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయ స్వామి మాలధారులు 11 రోజులు దీక్ష పూర్తయిన సందర్భంగా మంగళవారం సోలిపేట నుంచి యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహ స్వామి దర్శనం కోసం పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి మాలధారులు ఉడుతల శ్రీనివాస్‌గౌడ్, తాళ్ల రవీందర్‌రెడ్డి, ఉడుతల రాజేశ్, పింజర్ల కనకరాజు, గులాని ఉపేందర్, భరత్‌గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వంశీ, చందు, భాను, సాయికుమార్‌రెడ్డి, రాజ్‌కుమార్, ప్రవీణ్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సైదులు

మోతె, డిసెంబర్ 26 : గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు పెండింగ్ బిలుల్లు వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి వరకు బిల్లులు రాకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, నాయకులు మల్లయ్య, సత్యనారాయణ, బానోతు లచ్చిరాం, పద్మ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

- కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ రాహుల్ కశ్యప్


సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ రాహుల్ కశ్యప్

భువనగిరి అర్బన్, డిసెంబర్ 26 : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ రాహుల్ కశ్యప్ సూచించారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక, భువనగిరి మండలం జమ్మాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామాలు, పట్టణాల్లో ఏ విధంగా అమలవుతున్నాయో తెలుసుకున్నారు. కేంద్ర పథకాలు ప్రజలందరికీ చేరాలని, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ పథకం, కిసాన్ పెట్టుబడి, ఉజ్వల్ పథకాలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లెడ్ స్క్రీన్ ద్వారా ప్రధాన మంత్రి సందేశం ప్రదర్శించారు. 2047 వరకు ఇండియా అభివృద్ధి చెందిన దేశం కావాలనే సంకల్పంపై ఈ ప్రసంగం సాగింది. కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, నాబార్డ్ అధికారి వినయ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మేనేజర్, స్వయం సహాయక సంఘాలు, ఐకేపీ, సెర్ప్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పథకాలను ప్రజలకు అందించాలి

ఆలేరు రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని సర్పంచ్ బక్క రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవాపురంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ సలీం, పంచాయతీ కార్యదర్శి తిరుమలాచారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ సేవలను వినియోగించుకోవాలి

- సంఘం చైర్మన్ దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్ 26 : పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంఘం పాలకవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2,198 మంది రైతుల నుంచి 1.81లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు ఆన్‌లైన్ ద్వారా నగదు కూడా చెల్లించినట్లు చెప్పారు. అనంతరం సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లు గుండెబోయిన రూపమ్మామల్లేశ్ యాదవ్, బోరెం నర్సిరెడ్డి, దుబ్బాక శశిధర్‌రెడ్డి, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, దూర్క కృష్ణ, బాతరాజు సాయిలు, దౌడి బాలరాజు, సీఓ రమేశ్ పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ పాలకవర్గం